# సింహ రాశి

మఖ 1, 2, 3, 4 పాదములు, పుబ్బ 1, 2, 3, 4 పాదములు, ఉత్తర 1 పాదము

ఈ రాశివారికి గురుడు జులై 13 వరకు 12 ఇంట తామ్రమూర్తి తదుపరి వత్సరమంతయు 1 వ ఇంట సువర్ణమూర్తి, శని ఈ సంవత్సరమంతయు 4 వ స్థానములో తామ్రమూర్తి, రాహువు జనవరి 29 వరకు 2 ఇంట సువర్ణమూర్తి, తదుపరి 1 వ స్థానములో రజితమూర్తి, కేతువు జనవరి 29 వరకు 8 వ ఇంట సువర్ణమూర్తి, తదుపరి వత్సరమంతయు 7 వ స్థానములో రాజితమూర్తిగా సంచారము చేయును.

ఈ రాశి వారికి గురుడు సెప్టెంబర్ 14 వరకు అంత అనుకూలము కాదు. వీరికి గురు, శనైశ్చర గ్రహముల బలము అంతంత మాత్రముగా వుంటుంది. ఇతరుల సహకారముతో కొన్ని శుభకార్యములు పూర్తి చేయగలుగుతారు. సమయానికి ధనము చేతికందక కొంత ఇబ్బందులు పడుతారు. గురుడు ద్వాదశ స్థాన సంచారము వలన మంచివారితో కూడా విరోధములు పెట్టుకుంటారు, ముఖ్యముగా వ్యాపారులు సున్నితమైన, ముఖ్యమైన విషయములలో ఆచితూచి వ్యవహరించుట మంచిది. ధర్మ కార్యములు చేయుట యందు అనాసక్తత, మనోవ్యాకులత కలుగును. ఆరోగ్య విషయములందు జాగ్రత్త అవసరము. దగ్గరి బదువుల ఆరోగ్యము విషయములో ఆందోళన, చెడు ఆలోచనలు తరచూ మీకు వక్రమార్గమును సూచిస్తుంది. గతములో నిలిచిపోయిన కొన్ని పనులు తిరిగి అత్యంత శ్రమ వలన తిరిగి ప్రారంభవుతాయి. మొండి బకాయిలు వసూలు అవుతాయి. ఈ సంవత్సరము ఆర్థికంగా కొంత మెరుగుగానే వుంటుంది.

విద్య విషయములో తరచూ ఆటంకములు ఏర్పడుతాయి, ఉద్యోగస్తులకు నూతన ప్రయత్నములు అంతగా అనుకూలించవు. చొర భయము అధికముగా వుంటుంది. ద్రవ్య నష్టము కలుగును, జనవరి 29 నుండి జన్మరాహు సంచారము వలన స్వజన విరోధము, అనవసర కంగారు, భయము, ఇతరుల పట్ల ద్వేషభావము, కలిగి వుందురు. రాజకీయ నాయకులందరికీ సొంత ఇంటిలోనే ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. విద్యార్థులు మానసిక ఆందోళన, భయముతో అనుకున్న స్థాయిలో రాణించలేక పోతారు. సిని రంగము వారికి నిరాశా జనకము, సాంకేతిక రంగముల వారికి కొంత సంతోష దాయకము, యంత్ర పరిశ్రమల వారికి శుభ సమయము.

ఈ రాశి వారు ప్రతి మాస శివరాత్రి యందు శివునికి అభిషేకము చేయించుకొనుట మంచిది. అమ్మవారికి కుంకుమార్చన జరిపించుట శుభ దాయకము.

www.sakalapoojalu.com